# ఇండియన్ ఎకానమీ

## పేదరికం – నిరుద్యోగం – అభివృద్ధి పథకాలు

**1.** 'కనీస జీవన ప్రమాణాన్ని పొందలేని స్థితియే పేదరికం' అని నిర్వచించింది?

1) ప్రణాళికా సంఘం 2) ప్రపంచ బ్యాంక్ 3) అమర్త్యసేన్ 4) మానవ అభివృద్ధి నివేదిక

**2.** ఆదాయ అసమానతలను తెలిపే పేదరికం ఏది?

1) నిరపేక్ష 2) అమిత 3) అసమాన 4) సాపేక్ష

**3.** ప్రణాళికా సంఘం నియమించిన టాస్క్‌ఫోర్స్ బృందం దేని ప్రాతిపదికగా కనీస వినియోగ వ్యయాన్ని నిర్ణయించింది?

1) కనీస పోషకాహార స్థాయి 2) ఆహార వస్తువుల సముదాయం 3) మన్నిక ఉన్న వస్తువుల సముదాయం 4) తలసరి ఆదాయం

**4.** 'Jail Cost of Living' పేరుతో పేదరికాన్ని అంచనా వేసింది ఎవరు?

1) మిన్హాస్ 2) అహ్లూవాలియా 3) దాదాభాయ్ నౌరోజీ 4) భాటియా

**5.** ఒక వ్యక్తి కనీస జీవన వ్యయాన్ని తెలిపే రేఖ ఏది?

1) లారెంజ్ వక్రరేఖ 2) సేన్ పేదరిక సూచి 3) దారిద్ర్యరేఖ 4) గిఫెన్ రేఖ

**6.** "Planning and the Poor" అనే గ్రంథంలో గ్రామీణ పేదరికాన్ని అంచనా వేసింది ఎవరు?

1) మిన్హాస్ 2) బర్దన్ 3) లక్డావాలా 4) ఓజా

**7.** పేదరికపు విషవలయాలను గురించి తెలిపిన ఆర్థికవేత్త ఎవరు?

1) రాగ్నర్ ఫ్రిష్ 2) రాగ్నర్ నర్క్స్ 3) జోన్ రాబిన్‌సన్ 4) కారల్ మార్క్స్

**8.** 'పేదరికం అనే సముద్రంలో మనం ఒక్కరం ఒక దీవిలో సంతోషంగా జీవించలేం' అని పేర్కొన్నది ఎవరు?

1) ఎం.ఎస్.స్వామినాథన్ 2) రంగరాజన్ 3) అమర్త్యసేన్ 4) మాలిని బాలసింగం

**9.** జాతీయ నమూనా సర్వే వ్యవస్థ 61వ రౌండ్ ప్రకారం గణించిన మిక్స్‌డ్ రీకాల్ పీరియడ్ (MRP)లో లేని వస్తువు ఏది?

1) వస్త్రాలు 2) ఆహార వస్తువులు 3) పాదరక్షలు 4) మన్నిక ఉన్న వస్తువులు

**10.** పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించేందుకు నియమించిన కమిటీ ఏది?

1) రంగరాజన్ కమిటీ 2) సురేష్ తెందూల్కర్ కమిటీ 3) దండేకర్ కమిటీ 4) హషీమ్ కమిటీ

**11.** NSSO సేకరించే ప్రయివేట్ గృహ వినియోగ వ్యయం ఆధారంగానే పేదరికాన్ని అంచనా వేయాలని సూచించిన కమిటీ ఏది?

1) సక్సేనా కమిటీ 2) హషీమ్ కమిటీ 3) సురేష్ తెందూల్కర్ కమిటీ 4) రఘురామ్ రాజన్ కమిటీ

**12.** పేదరిక అంతరాన్ని ఏ విధంగా లెక్కిస్తారు?

1) దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న జనాభా – మొత్తం జనాభా × 100

2) పేదరికపు రేఖ – దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజల సగటు ఆదాయం/ దారిద్ర్యరేఖ

3) ఆదాయం – వినియోగ వ్యయం / ఆదాయం

4) దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా/ మొత్తం జనాభా × 100



R-17-2-16

www.eenadupratibha.net

www.eenadupratibha.net

**13.** జాతీయ నమూనా సర్వే వ్యవస్థ 68వ రౌండ్ (2011–12) ప్రకారం భారతదేశంలో పేదల శాతం ఎంత?

1) 20.9 2) 21.9 3) 22.9 4) 25.9

**14.** సురేష్ తెందూల్కర్ సూచించిన పేదరిక అధ్యయన పద్ధతిని సమీక్షించడానికి భారత ప్రభుత్వం 2012లో నియమించిన కమిటీ ఏది?

1) షా కమిటీ 2) రఘురామ్ రాజన్ కమిటీ

3) కేల్కర్ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

**15.** వృద్ధి జరిగితే తలసరి ఆదాయం పెరిగి, అది కింది స్థాయికి చేరి, పేదరికం దానంతట అదే తగ్గుతుందని తెలియజేసే సిద్ధాంతం?

1) మాల్థస్ సిద్ధాంతం 2) జనాభా పరిణామ సిద్ధాంతం

3) ట్రికిల్ డౌన్ సిద్ధాంతం 4) సంతులిత వృద్ధి సిద్ధాంతం

**16.** 12వ ప్రణాళిక చివరి నాటికి పేదరికాన్ని ఎంత శాతం (పాయింట్లు) తగ్గించాలని లక్ష్యంగా నిర్దేశించారు?

1) 10 2) 12 3) 15 4) 18

**17.** కిందివాటిలో పేదరికానికి కారణం కానిది ఏది?

1) ఆదాయ అసమానతలు 2) సరిపడిన అభివృద్ధి వ్యూహం

3) నిరుద్యోగిత 4) జనాభా పెరుగుదల

**18.** కిందివాటిలో సరికాని అంశం ఏది?

1) NREP – 1980 2) SGRY – 2001 3) RUSA – 2013 4) SBA – 2013

**19.** ఏ సంవత్సరంలో స్వయం ఉపాధి పథకాల్లో గ్రామీణ యువతకు శిక్షణ ప్రారంభమైంది?

1) 1979 2) 1980 3) 1982 4) 1983

**20.** ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రారంభించిన పథకం ఏది?

1) జాతీయ సామాజిక సహాయ పథకం 2) కనీస అవసరాల కార్యక్రమం

3) సామాజిక అభివృద్ధి పథకం 4) సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన

**21.** పనికి ఆహార పథకాన్ని పునర్నిర్మించి, ప్రారంభించిన కార్యక్రమం?

1) NREP 2) TRYSEM 3) JRY 4) PMRY

**22.** మన దేశంలో అత్యధికంగా పేదరికంలో ఉన్న వర్గం ఏది?

1) చేతివృత్తుల వారు 2) చేనేత కార్మికులు, చేతివృత్తుల వారు

3) వ్యవసాయ శ్రామికులు, పారిశ్రామిక కార్మికులు 4) వ్యవసాయ శ్రామికులు, చేతివృత్తుల వారు

**23.** ప్రపంచ బ్యాంక్ వర్గీకరణ ప్రకారం అమిత పేదరిక గీతను నిర్ణయించే దినసరి వినియోగ వ్యయం (డాలర్లలో) ఎంత?

1) ఒక డాలరు 2) రెండు డాలర్లు 3) మూడు డాలర్లు 4) అయిదు డాలర్లు

**24.** ఏ పంచవర్ష ప్రణాళికా కాలంలో భారతదేశంలో కనీస అవసరాల పథకాన్ని ప్రారంభించారు?

1) 4 2) 5 3) 6 4) 7

**25.** NSSO 68వ రౌండ్ సర్వే ప్రకారం భారతదేశంలో అత్యధిక పేదరిక శాతం ఉన్న రాష్ట్రం ఏది?

1) బిహార్ 2) ఝార్ఖండ్ 3) ఛత్తీస్‌గఢ్ 4) ఒడిశా

**26.** కిందివాటిలో పట్టణ పేదరికం నిర్మూలన పథకం కానిది ఏది?

1) SEPUP 2) NRY 3) IRDP 4) SJSRY

www.eenadupratibha.net

**27.** 2014లో ప్రారంభించిన జన్‌ధన్ యోజన పథకం ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) ప్రజల ఆదాయాన్ని పెంచడం
2) మహిళా అక్షరాస్యతను పెంచడం
3) మహిళలకు బ్యాంకు సౌకర్యాల కల్పన
4) అందరికీ బ్యాంక్ సౌకర్యాల కల్పన

**28.** కిందివారిలో ఎవరిని శ్రామిక శక్తిలో (లేబర్ ఫోర్స్) భాగంగా పరిగణిస్తారు?

1) పని చేస్తున్న వారు
2) పని కోసం ఎదురుచూస్తున్న వారు
3) పనికి అందుబాటులో ఉన్నవారు
4) అందరూ

**29.** శ్రామికులు ఒక ఉద్యోగం నుంచి మరొక ఉద్యోగానికి మారే సందర్భంలో ఎలాంటి నిరుద్యోగిత ఏర్పడుతుంది?

1) సంఘృష్ట
2) చక్రీయ
3) వ్యవస్థాపర
4) కాలిక

**30.** కిందివాటిలో ఆర్థిక మాంద్యానికి సంబంధించి సరికాని లక్షణం ఏది?

1) ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది
2) ధరలు తగ్గుతాయి
3) పెట్టుబడిదారులు పెట్టుబడిని తగ్గిస్తారు
4) బ్యాంక్‌లు విస్తారంగా రుణాలు ఇస్తాయి

**31.** జనాభా పెరుగుదల రేటు కంటే మూలధన పెరుగుదల రేటు తక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి నిరుద్యోగిత ఏర్పడుతుంది?

1) ఘర్షణ
2) వ్యవస్థాపర
3) అల్ప ఉద్యోగిత
4) ప్రచ్ఛన్న

**32.** పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థల్లో సాధారణంగా ఏర్పడే నిస్వచ్ఛంద నిరుద్యోగిత భావనను వివరించింది ఎవరు?

1) జె.బి.సే
2) జె.ఆర్.హిక్స్
3) జె.ఎం.కీన్స్
4) ఎ.డబ్ల్యూ.ఫిలిప్

**33.** భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి నిరుద్యోగిత ఎక్కువగా కనిపిస్తుంది?

1) విద్యావంతుల్లో నిరుద్యోగిత
2) బహిరంగ నిరుద్యోగిత
3) అల్ప ఉపాధి
4) ప్రచ్ఛన్న నిరుద్యోగిత

**34.** జాతీయ నమూనా సర్వే వ్యవస్థ మన దేశ పరిస్థితులకు అనుగుణంగా వేసిన అంచనాలు ఏ నిరుద్యోగితకు సంబంధించినవి?

1) సాధారణ స్థితి నిరుద్యోగిత
2) వారంవారీ స్థితి నిరుద్యోగిత
3) రోజువారీ స్థితి నిరుద్యోగిత
4) అన్నీ

**35.** 2011–12 నాటికి భారతదేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు (శాతంలో) ......

1) 5.6
2) 5.9
3) 6.6
4) 6.8

**36.** NSSO 66వ రౌండ్ ప్రకారం భారతదేశంలో అత్యధిక నిరుద్యోగిత ఉన్న రాష్ట్రం?

1) బిహార్
2) కేరళ
3) ఉత్తర్ ప్రదేశ్
4) పశ్చిమ్ బంగ

**37.** పట్టణ ప్రాంతాల్లోని సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాల్లో కూడా సమకూర్చేందుకు ఉద్దేశించిన పథకం ఏది?

1) PURA
2) NRY
3) PMEGP
4) JNNURM

**38.** గ్రామీణ నిరుద్యోగుల కోసం 2006లో ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) ఆదాయ భద్రత
2) ఉత్పాదక ఆస్తులు
3) సామాజిక భద్రత
4) సంఘటిత ఆదాయం

**39.** పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

1) 1972
2) 1975
3) 1979
4) 1980

**40.** కిందివాటిలో నిరుద్యోగితకు కారణం కానిది ఏది?

1) లోపభూయిష్టమైన విద్యావిధానం
2) శ్రామిక శక్తి పెరుగుదల
3) వ్యవసాయ రంగంపై తక్కువ ఆధారపడటం
4) లోపభూయిష్టమైన ఉద్యోగిత ప్రణాళికలు

**41.** తెలంగాణ ప్రభుత్వం సామాజిక భద్రత కోసం ఇటీవల ప్రవేశపెట్టిన 'ఆసరా పథకం'లో లబ్ధిదారులు కాని వారు?

1) గీత కార్మికులు 2) నేత కార్మికులు 3) ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు 4) గ్రామీణ నిరుద్యోగులు

**42.** సరళీకరణ ఫలితాలు గ్రామీణ పేద ప్రజలకు చేరడం లేదని తద్వారా ఆదాయ అసమానతలు పెరుగుతున్నాయని ఎవరు అభిప్రాయపడ్డారు?

1) రాజీవ్ గాంధీ 2) వి.పి.సింగ్ 3) వాజ్‌పేయీ 4) దేవెగౌడ

**43.** అభివృద్ధి కార్యక్రమాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏ రోజున సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించింది?

1) 2014, ఆగస్టు 18 2) 2014, ఆగస్టు 19

3) 2014, ఆగస్టు 20 4) 2014, ఆగస్టు 21

**44.** సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన లక్ష్యం ఏమిటి?

1) పేద ప్రజలకు బీమా 2) గ్రామీణ అవస్థాపనా సౌకర్యాల కల్పన

3) మంచినీటి సౌకర్యాల కల్పన 4) ఉపాధి, ఆహార భద్రత

**45.** ఏ పంచవర్ష ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు?

1) 4వ ప్రణాళిక 2) 5వ ప్రణాళిక 3) 6వ ప్రణాళిక 4) 7వ ప్రణాళిక

**46.** కిందివాటిలో 'భారత్ నిర్మాణ్'లో పేర్కొనని అంశం ఏది?

1) ప్రాథమిక విద్య 2) గ్రామీణ రోడ్లు 3) గ్రామీణ టెలిఫోన్ 4) గ్రామీణ విద్యుదీకరణ

**47.** 58 మిలియన్ల మందికి అదనంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించిన ప్రణాళిక ఏది?

1) 10వ పంచవర్ష ప్రణాళిక 2) 11వ పంచవర్ష ప్రణాళిక

3) 12వ పంచవర్ష ప్రణాళిక 4) 9వ పంచవర్ష ప్రణాళిక

**48.** పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక ఏది?

1) 5వ ప్రణాళిక 2) 6వ ప్రణాళిక 3) 9వ ప్రణాళిక 4) 10వ ప్రణాళిక

**49.** 2011–12 నాటికి తెలంగాణలో పేదరికంలో ఉన్న ప్రజల శాతం ఎంత?

1) 9 2) 10 3) 15 4) 19

**50.** 'భారతదేశంలో విద్యావిధాన లక్ష్యం మానవ వనరుల అభివృద్ధి కాదని, అది కేవలం క్లర్కులు, కిందిస్థాయి అధికారులను తయారు చేయడానికి తోడ్పడుతుంది' అని అభిప్రాయపడింది ఎవరు?

1) గున్నార్ మిర్డాల్ 2) దాదాభాయ్ నౌరోజీ 3) ఆర్.సి.దత్ 4) మహాత్మాగాంధీ

## జవాబులు

1-2; 2-4; 3-1; 4-3; 5-3; 6-1; 7-2; 8-1; 9-2; 10-4; 11-3; 12-2; 13-2; 14-4; 15-3; 16-1; 17-2; 18-4; 19-1; 20-3; 21-1; 22-4; 23-1; 24-2; 25-3; 26-3; 27-4; 28-4; 29-1; 30-4; 31-2; 32-3; 33-4; 34-4; 35-1; 36-2; 37-1; 38-3; 39-2; 40-3; 41-4; 42-3; 43-2; 44-4; 45-3; 46-1; 47-2; 48-1; 49-2; 50-1.

**రచయిత: సీహెచ్. వెంకట్ రెడ్డి**